ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న మోడీ ప్రభుత్వం: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ బిజెపి పరిపాలనలో అనేక సార్లు పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచి సామాన్య జన జీవనం అతలాకుతలం అయిందని సిపిఐ, సిపియం కడప నగర కార్యదర్శులు యన్. వెంకట శివ, రామ్మోహన్‌లు విమర్శించారు. మంగళవారం కడప నగరంలోని 45వ డివిజన్ పరిధిలో భగత్‌సింగ్ నగర్ పరిసర ప్రాంతాల్లో బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటశివ, రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, బిజెపి మోడీని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం.. అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు శ్రేణులు ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీరం చేస్తూ కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని తద్వారా ఉద్యోగ ఉపాధి రంగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. ఈనెల 29వ తేదీన కడప నగరంలో ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు దస్తగిరి రెడ్డి, ఉద్దే మద్దిలేటి, చంద్రారెడ్డి, డియం ఓబులేసు, రాజామణి, భాగ్యలక్ష్మి, దేవి, వసంత, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ నాగేంద్ర, నగర కార్యదర్శి చైతన్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని సార్లు సర్వేచేస్తారు..!

విశాలాంధ్ర - కమలాపురం : గడిచిన ప్రభుత్వాల నుంచి నేటి ప్రభుత్వం వరకు కమలాపురం (ఫ్లై ఓవర్) వంతెన నిర్మాణం సర్వేలు నిర్వహిస్తున్నారని నగర ప్రజలు అంటున్నారు. రైల్వే ఓవం (బ్రిడ్జ్) వంతెన నిర్మాణం ఈ ప్రభుత్వ హయాంలో జరిగేనా గతంలో ఎందరో నాయకులు కమలాపురం నిజ వర్గం అభివృద్ధి కోరుకున్నారే గాని అందులో భాగంగా రైల్వే గేట్ సమీపంలో రైల్వే ఓవర్(బ్రిడ్జ్) వంతెన రోడ్డు నిర్మాణం కోసం మంగళవారం కమలాపురం గేట్ సమీపంలో స్థల పరిశీలన కార్యక్రమాన్ని చేశారు. రోడ్డు సర్వేయర్ లు కలిసి ఇందుకు సంబంధించిన స్థల పరిశీలన నేపథ్యంలో నగర ప్రజలు సమాచారాన్ని తెలుకొన్న ఇరువైపులా ఉన్న నివాసితులు గ్రామస్థులు అక్కడికి చేరుకొని ఎన్ని సార్లు సర్వేచేస్తారో అంటూ గుస గుస లాడుకుంటూ తమ ఆవేదాన్ని వ్యక్తపరిచారు. నగరంలోని రైల్వే గేట్ సమస్య ప్రతి కార్యకర్తలు నుండి ప్రతి నాయకుడికి సమస్య తెలుసు అన్నారు. ఇలాంటి స్థలం సర్వేలు ప్రజలను మభ్య పెట్టేందుకే చేస్తున్నారే తప్ప మరో నగర అభివృద్ధిపై ఆలోచన లేదంటున్నారు. రైల్వే గేట్ వేయడంతో సుమారు గంటల వ్యవధి సమయం వృధా అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కొందరు అనుకొంటూ పోవడం కొసమెరుపు.

లా పరీక్షల తనిఖీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరుగుతున్న లా సెమిస్టర్ పరీక్షలను కులసచివులు ఆచార్య వెంకట సుబ్బయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డితో కలిసి కులసచివులు ఆచార్య వెంకటసుబ్బయ్య ఏపీజే అబ్దుల్ కలాం గ్రంథాలయ ప్రాంగణంలో జరుగుతున్న లా పరీక్షా కేంద్రానికి వచ్చారు. విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల ఏర్పాట్లపై, సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. 657 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు సహాయ సూపరింటిండెంట్ డాక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ వివరించారు. **పీజీ పరీక్షలు ప్రారంభం:** వైవీయూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 545 మంది విద్యార్థులు హాజరయ్యారు. 26వ తేదీ నుంచి మూడో సెమిస్టర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయని పరీక్షల సహాయ ప్రధాన పర్యవేక్షకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని నాగమ్మ నగర్‌లోని మదర్‌థెరి సా ఆశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రీస్తు శేషులు దాసరి పెద్ద భూషన్న తృతీయ కుమారుడు క్రీస్తుశేషులు దాసరి మిద్దె వెంకటేష్ 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు దాసరి వెంటకేసులు, కోడలు ఉంచపూరి సరస్వతీదేవి, పెద్ద మనవడు దాసరి వేదాద్రి, వియ్యంకురాలు కుంచపూరి నాగమ్మ, సాలమ్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మనవడు మల్లికార్జున, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ కార్యకలాపాల నిర్వాహణపై క్షేత్ర పరిశీలన

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బ్యాంకింగ్ ఖాతాల నిర్వాహణ, సేవింగ్స్ ఉపయోగాలు, వివిధ రకాల రుణాల మంజూరు, నగదు రహిత వ్యవహారాల నిర్వాహణ మొదలైన విషయాలపై కామర్స్ విద్యార్థులకు అవగాహన కల్పించుటకు పరిశీలనాత్మక విద్యలో భాగంగా క్షేత్ర పర్యటనకై పోరుమామిళ్ల పట్టణంలోని కెడీసీసీ బ్యాంకును సందర్శించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగం హెడ్ పి శ్రీనువాసులు, బ్యాంకు స్టాఫ్ అసిస్టెంట్ కె క్రిష్ణరెడ్డి, లెక్చరర్లు యంబడి ఈశ్వరయ్య, నరసయ్య, రవిచంద్ర, నరసింహా రెడ్డి, పాల్గొన్నారు.

వల్లూరు నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ



విశాలాంధ్ర వల్లూరు : వల్లూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బి.పెద్ద ఓబన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వల్లూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్ కడప స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ కావడంతో కడప వన్ టౌన్ ఎస్సైగా ఉన్న పెద్ద ఓబన్న వల్లూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలా పాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

హనుమనగుత్తి గ్రామ పంచాయతీకి అవార్డు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామపంచాయతీకి జిల్లా స్థాయిలో సామాజిక భద్రతా విభాగం కింద అవార్డు దక్కింది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో హనుమనగుత్తి గ్రామ పంచాయతీకి ఈ గౌరవం దక్కింది. అలాగే మండల పరిధిలోని మరో 9 గ్రామ పంచాయతీలకు ఎస్‌డీజీ గోల్స్ కింద గుర్తింపు దక్కింది. కడపలో జరిగిన అవార్డుల ప్రదాన ఉత్సవంలో ఈఓపీఆర్‌డీ రంతుల్లా, హనుమనగుత్తి గ్రామ సర్పంచ్ సుబ్బమ్మ, కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌రెడ్డి జిల్లా కలెక్టర్ విజయరామ రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిల చేతుల మీదుగా పురస్కారం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన గ్రామ పంచాయతీ పర్యవేక్షకులు దుద్దేల వెంకటచంద్రమోహన్‌రెడ్డి (బాబురెడ్డి) మాట్లాడుతూ ప్రజలకు సంతృప్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందే విధంగా సర్పంచ్‌లు కృషి చేయాలని కోరారు. గ్రామసచివాలయాల్లో పరిపాలనా వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే గ్రామాలతో పాటు మండలాలు, జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. తమ గ్రామానికి అవార్డు దక్కడం సంతోషం కలిగిస్తోందని సర్పంచ్ సుబ్బమ్మ, ఉప సర్పంచ్ వేమారెడ్డి, వార్డు సభ్యులను ఆయన అభినందించారు. ఇదిలా ఉండగా మండలంలో ఎస్‌డిజి కింద మాలేపాడు, చిర్రాజుపల్లె, కోడూరు, తిప్పలూరు, సున్నపురాళ్లపల్లె, కదిరివారిపల్లె, నిడిజువ్వి, చిలమకూరు, పెద్దనపాడు గ్రామాలు ఎంపికయ్యాయి.

మే దేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పార్టీ ఆఫీస్‌లో జరిగిన వైఎస్ఆర్‌టీయుసి కార్మిక నాయకుల సమావేశంకు ముఖ్య అతిథిగా బండి. నిత్యానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వం అని మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కార్మిక పక్షపాతి అని ఎందుకంటే ప్రతి ఒక్క కార్మికుడు కుటుంబం అభివృద్ధి చేసే విదంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 10 వేలు చొప్పున ఇస్తూ వారి అభివృద్ధికి తోట్పాటు అందించారు. అదేవిధంగా దేశంలోని కనీవినీ ఎరుగని రీతిలో తోపుడు బండ్లు, గంపలతో వ్యాపారం చేసే చిరు వ్యాపారులకు వడ్డీ లేని ఋణం ఇచ్చి వారి వ్యాపారాభివృద్ధికి సహాయం చేసారు. ఇలా అనేక విధాలుగా కార్మికుల అభివృద్ధికి ఈ ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్క కార్మికుడు క్రమశిక్షణతో మెలగాలని మరి ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ లైసెన్సులు పొంది ఉండాలని అలాగే మన ఆటో లో ఎక్కే ప్రతి ప్యాసింజర్ పట్ల గౌరవంతో నడుచు కోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లారి జాషువ మాట్లాడుతూ కార్మికుల ఐక్యతకు చిహ్నంగా జరుపుకునే కార్మిక దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యకులు ఎ1 నాగరాజు, నగర అనుబంధ సంఘాల నాయకులు నరసింహ, చంద్రశేఖర్ రెడ్డి, రాజా, షేర్ ఖాన్, వలి, శేఖర్, శ్రీనివాసులు కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి వైసిపి ప్రభుత్వం వల్లే సాధ్యం

విశాలాంధ్ర - వల్లూరు : ప్రజల అభివృద్ధి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వల్లే సాధ్యమవుతుందని జెడ్పిటిసి వెంకట సుబ్బయ్య వైసిపి మండల కన్వీనర్ వీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వల్లూరు లో జగనన్న భవిష్యత్తు కార్యక్రమాన్ని వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి బూసిపాటి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ పోస్టర్లను అతికించి ప్రజలతో మమేకమై ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అందుతు న్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లలో ప్రజల కోసం చాలా అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ప్రజలకు వివరించారు. అలాగే ఈసారి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు శివకుమార్ రెడ్డి, నారాయణరెడ్డి, మురళి రెడ్డి, బాలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని సాలాబాద్ గ్రామ సచివాలయం పరిధిలోని సాలాబాద్ గ్రామంలో మంగళవారం ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి జగనన్న ఇస్తున్న పథకాలు గురించి అడిగి తెలుసు కుంటూ మరియు గత ప్రభుత్వంలో ఎలా ఉంది ఈ ప్రభుత్వంలో ఎలా ఉంది అని మెగా పీపుల్స్ సర్వేలో భాగంగా ప్రజా అభిప్రాయాన్ని సేకరిస్తూ వారి అనుమతితో ఇంటికి స్టిక్కర్ అతికిస్తూ మరియు వారి మొబైల్ కి వారి అనుమతితో స్టిక్కర్ అతికించి జగనన్నకు మద్దతు ఇస్తూ వారి చేత మిస్డ్ కాల్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిద్ధవటం, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, ముమ్మడి శ్రీధర్ రెడ్డి. సర్పంచ్ ప్రతినిధి, సుబ్బయ్య, మాజీ సర్పంచ్, గంగిరెడ్డి, గృహ సారధి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్టారెడ్డి, జనార్దన్ రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సమస్యలపై ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ దగ్గర ధర్నాకు ఏఐటీ యూసీ కడప జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ఇచ్చింది. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు ఏఐటీయూసీ జిల్లా సమితి పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా 11వ పిఆర్సి లో చట్టబద్ధంగా సిఫారసు చేసిన పిఆర్సి కమిషనర్ సిఫార్సులను కాదని అధికారుల కమిటీ వేసి 10వ పిఆర్సి లోని ప్రయోజనాలను కూడా రద్దుచేసి ఉద్యోగుల వైపు నడిపించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని వారు అన్నారు. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మనెంట్ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి, కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కడప నగర కార్యదర్శి తారక రామారావు, అధ్యక్షుడు నరసింహ, నాయకులు పి.జనార్దన్, పెంచలయ్య, శ్రీను, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికనేత మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని మహేశ్వరనగర్ ప్రాంతంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల శాఖ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి (62) మృతి చెందారు. మహేశ్వరనగర్‌లో పనిముగించుకొని జాతీయ రహదారి రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన మినీ లారీ జగన్‌మోహన్‌రెడ్డి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. తీవ్రగాయలైన జగన్‌మోహన్‌రెడ్డిని తొలుత ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి అటు నుంచి కడప లోని రిమ్స్‌కు తరలించారు. అక్కడి వైద్యుల సలహా మేరకు కర్నూలుకు తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందడం జరిగింది. ఈ మేరకు ఎర్రగుంట్ల ఎస్ఐవెంకటకృష్ణయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా జగన్‌మోహన్‌రెడ్డి మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి భవానీశంకర్, ఏఐటీయూసీ నాయకులు చాంద్‌బాషా, నారాయణ, రాధాకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి మృతి భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరని లోటన్నారు.

మలేరియాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో మలేరియాపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ పరుస్తూ ఒంటిమిట్ట పురవీధుల్లో వైద్య సిబ్బంది తెలియజేశారు. డాక్టర్ శ్వేత మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ 25 తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమ కుట్టడం వల్ల మలేరియా జ్వరాలు వస్తాయని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు.

మాన్యాలున్నా అభివృద్ధికి నోచుకోని ఆలయాలు

విశాలాంధ్ర-వేముల: వేముల మండలంలోని ప్రాచీనకాలం నాటి ఆలయాలకు మాన్యాలున్నా అవి అభివృద్ధికి నోచుకోలేదు. ఇందులో జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో భైరవక్షేత్రం ఒకటి వేముల మండలం నల్లచెరువుపల్లి సమీపంలోని మోహనగిరిపై ప్రాచీనకాలం నాటి భైరవక్షేత్రం ఉంది. ఆలయ ప్రాకారం చూస్తే వినుగొండ వల్లభరాయుల కాలంలో నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇదిలావుండగా ప్రాచీనకాలంనాటి ఈ ఆలయానికి మండలంలోనే కాకుండా కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లాలో కూడా మాన్యాలున్నాయి. మొత్తం వంద ఎకరాలకు పైగా మాన్యాలున్నట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆలయ మాన్యాల గురించి పట్టించుకునేవారు కరువైపోవడంతో అవి పరులపాలయ్యాయని పలువురు పెద్దలు చెబుతున్నారు. మండల పరిధిలోని చెన్నకేశవ ఆలయానికి సంబంధించి పెండ్లూరు, పెర్నపాడు గ్రామాల పరిధిలో 36ఎకరాల మాన్యం ఉంది. అలాగే చాగలేరు గ్రామ పరిధిలో గంగమ్మ, శివాలయానికి సంబంధించి 20ఎకరాలు, వి కొత్తపల్లి పంచాయతీ పరిధిలో లక్ష్మినరసింహ దేవస్థానంనాకి 12ఎకరాలు, వేములలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయానికి 12ఎకరాల మాన్యాలున్నాయి. పై ఆలయాలకు మాన్యాలున్నా ప్రత్యేక ఆరాధనకు నోచుకోలేదనే విమర్శలు సర్వసాధారణంగా వినవస్తున్నాయి. ఈ ఆలయాలపై వచ్చే ఆదాయాన్నే అధికారులు దృష్టి సారించారుకానీ వాటి అభివృద్ధి గురించి పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. చాగలేరు పంచాయతీ పరిధిలోని శివాలయం శిధిలావస్థలో ఉంది. గతంలో గుప్తనిదుల కోసం తవ్వకాలు కూడా జరిపారు. ఈ విషయం తెలిసినా కూడా దేవాదాయశాఖ అధికారులు పట్టించుకోలేదనే అపవాదు మూటకట్టుకుంటున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ,ధర్మాదాయశాఖ అధికారులు కళ్లు తెరిసి ఆలయ మాన్యాలను పరిరక్షించడంతో పాటు ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైసీపీ పాలనలో అనారోగ్యశ్రీగా మారిన ఆరోగ్యశ్రీ: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆరోగ్యశ్రీ కాస్త అనారోగ్యశ్రీగా మారిందని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆరోగ్యశ్రీకి సంబంధించి నిధులు పెండింగ్‌లో ఉన్న కారణంగా వివిధ ఆసుపత్రులు వైద్యసేవలకు దూరంగా ఉన్నాయన్నారు. పేదలకు కూడా ఉచితంగా ఖరీదైన వైద్యం అందించాలన్న సదుద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2007లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జగన్ పాలనలో ఆ ఆశయం నెరవేరలేదన్నారు. 8నెలలుగా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుత్రులుకు ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. దాదాపు రూ.12వందల కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చాలా వరకు నెట్‌వర్క్ ఆసుపత్రులు సిబ్బందికి జీతాలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. బిల్లులు చెల్లించని కారణంగా ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ కింద రోగులను చేర్చుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో వంద పడకల ఆసుపత్రిలో 23 మంది డాక్టర్లకు 10 మంది మాత్రమే ఉన్నారని, అలాగే వేంపల్లెలో 50పడకల ఆసుపత్రిలో 11మంది వైద్యులకు నలుగురు మాత్రమే పనిచేస్తున్నారని వెల్లడించారు. మొత్తంమీద జగన్ పాలనలో ఆరోగ్య రంగం అనారోగ్యరంగంగా మారిందని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు భారీగా తగ్గిపోయాయన్నారు. అరకొరగా కేటాయిఇంచిన నిధులు కూడా ఖర్చుచేయడం లేదన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకం ప్రసహంగా తయారైందన్నారు. రోగులు ఆసుపత్రులకు వస్తే చికిత్సలు చేసేందుకు వైద్యులులేరు కానీ రోగుల ఇంటి వద్దనే వైద్యం చేస్తారట అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీకి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

అవినాష్‌రెడ్డికి జనం నీరాజనం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందులకు విచ్చేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి జనం నీరాజనం పట్టారు. ఆయన హైదరాబాద్ నుంచి మంగళవారం పులివెందుల చేరుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయంలో వైసీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి ప్రజాదర్బార్ కు వచ్చిన ప్రతి ఒక్కరినీ అప్యాయతగా పలుకరించారు. అవినాష్‌రెడ్డితో కరచాలనం చేసేందుకు కార్యకర్తలు ఎగబడ్డారు. అనంతరం ప్రజల నుంచి వివిధ రకాలపై వచ్చిన వినతలును ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహెూత్సవాలపై ఆర్డీఓ సమావేశం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్ర మైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయం నందు ఈ నెల 27వ తేది నుండి మే 2వ తేది వరకు జరిగే ఆరాధన గురుపూజ మహెూత్సవాలను తిలకించేందుకు భక్తులు వివిధ రాష్ట్రాల నుండి అధికంగా వస్తారని, భక్తులకు ప్రత్యేక వసతులపై బద్వేల్ ఆర్డీఓ వెంకటరమణ, జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్, దేవస్థాణం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి, ఎంపీపీ వీరనా రాయణరెడ్డి, తహసీల్దార్ ఈశ్వరయ్య, మైదుకూరు రూరల్‌సీఐ నరేందర్ రెడ్డిలు కలిసి మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు భక్తులు అధికంగా వస్తారని వేసవిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు త్రాగునీటి వసతులు, చలువపందిళ్లు వాటిపై మేనేజర్ వివిధ శాఖల అధికారులతో చర్చించడం జరిగింది. ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ భక్తులకు ప్రత్యేకంగా వసతుల ఏర్పాటుతో పాటు ట్రాఫిక్ సమస్యలేకుండా, ప్రైవేటు వాహణాలకు 30వ తేది నుండి వాహణాలకు అనుమతి ఉండదని వాహణదారులు బద్వేల్ రూట్‌లో పల్నాటి అన్నదాన సత్రం సమీపంలో మైదుకూరు-మిట్టమానుపల్లె నుండి వచ్చే వాహణాలకు రజక అన్నదాన సత్రం సమీపంలో పార్కింగ్‌ను ఏర్పాటుచేశామని, మైదుకూరు-పోరుమామిళ్ల నుండి వచ్చే వాహణాలకు పోలీస్‌స్టేషన్ సమీపంలో పార్కింగ్ ప్లేస్‌ను ఏర్పాటుచేశామని, బ్రహ్మంసాగర్ వద్ద యాత్రికులు స్నానంకు ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని అన్నారు. ఎంపీడీఓ వెంగమునిరెడ్డి మాట్లా డుతూ పారిశుద్ధ్యంపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నా రు. హరితహారులను అదనంగా 3మందిని ఏర్పాటుచేశామని, ఈ ఉత్సవా లను వాలంటీర్‌లను కూడ విధులకు ఉపయోగించుకుంటామని తెలిపారు.

వాలంటీర్లను కొనసాగిస్తామనడం సిగ్గుచేటు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామి రెడ్డి వాలంటరీ వ్యవస్థను రద్దు చేయాలని కోర్టుకు వెళ్ళి మళ్లీ ఇప్పుడు కొనసాగిస్తామనడం సిగ్గుచేటు సచివాలయ వ్యవస్థ వేస్ట్ అన్న టిడిపి అగ్ర నాయకులు ఇప్పుడు కొనసాగిస్తామని అంటున్నా రు.జగనన్నే మా భవిష్యత్తు నమ్మకం కార్యక్రమంతో గడపగడపకు తిరుగుతున్నాం అధికారంలో ఉండి కూడా ప్రజల వద్దకు వెళుతున్నాం సాధారణంగా ప్రతిపక్షాలు ప్రజల వద్దకు వెళ్తాయి కానీ అధికారపక్షంలో ఉండి కూడా ప్రజల వద్దకు వెళుతున్నాం అన్నారు.మైదుకూరు నియోజకవర్గంలో 84 వేల గృహాలు ఉన్నాయి ఇప్పటికీ దాదాపు 60 వేల గడపలకు తిరిగాం ప్రజలు నూటికి 99 శాతం సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మైదుకూరు లో నూరు పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరలోనే చేపడతాం దాదాపు 34 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాం ఆరు బ్రాంచ్ లతో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం సంతోషకరం.డిగ్రీ కళాశాలకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాం గతంలో ఉర్దూ స్కూల్లో చిన్న బోర్డు పెట్టుకొని ఉండేది.11 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణాన్ని త్వరలోనే చేపడతాం మైదుకూరు నంద్యాల రోడ్డులో రైతు బజార్ను ఏర్పాటు చేస్తాం అన్ని రకాల సౌకర్యాలతో ఆమోదయోగ్యంగా చేపడతాం. గృహ సారథులు వాలంటీర్లు కన్వీనర్లు తో దాదాపు 90 శాతం గడపగడపకు తిరుగుతాము అన్నారు. ఈ సమావేశంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచ నూరు చంద్ర, చాపల షరీఫ్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో కొండమాచుపల్లె పంచాయతీ : సర్పంచ్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని కొండమాచుపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధి బాటలో పయనిస్తుందని అందుకు నిదర్శనం ఉత్తమ పంచాయతీ అవార్డు పురస్కారం 2023 సంవత్సరానికి గాను కొండమాచుపల్లె పంచాయతీకి ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కిందని కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ అన్నారు. మంగళవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణకు జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఉమ్మడి కడప జిల్లా చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును అందుకున్నారు. శివనారాయణ సర్పంచ్ అయినప్పటి నుంచి కొండమాచుపల్లె గ్రామాన్ని అభివృద్ధి పథంలో పాటు పరిశుభ్రత, హరితవనం చేసి పంచాయతీని అన్ని విభాగాల్లోను ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి అధికారుల ప్రశంసలు పొంది సర్పంచ్ శివనారాయణ సేవలు అమోఘమని జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ కొండమాచుపల్లె సర్పంచ్‌ను మరిన్ని అభివృద్ధి పథకాలు వచ్చేలా నిరంతరం శ్రమిస్తానన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు, నీటి కుళాయిల వద్ద పరిశుభ్రత, పచ్చనిచెట్లు, కొండమాచుపల్లె నూతన శోభ అందుకుం దన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



27న జిల్లాకు గవర్నర్ రాక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 27న జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని..జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన హాలులో రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జేసీ జి.గణేష్ కుమార్, ఎఎస్పీ తుషార్ డూడి, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర గవర్నర్ ఈ నెల 27న అమీన్ పీర్ పెద్ద దర్గాను సందర్శించి, అనంతరం ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని దర్శించుకోనున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో గవర్నర్ పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు.గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్ పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని

అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హరిహరుల రథోత్సవం

విశాలాంధ్ర - వల్లూరు : పవిత్ర పుణ్యక్షేత్రం పుష్ప గిరిలో జరుగుతున్న కామాక్షి సమేత వైద్యనాథేశ్వర, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా హరిహరు ల రథోత్సవం వైభవంగా జరిగింది. మంగళవారం ఉదయం కామాక్షి సమేత వైద్యనాథేశ్వర రథాన్ని భక్తులు లాగారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి విగ్రహా లను వ్రతంపై పెట్టి వతాన్ని గోవిందా నామస్మరణ చేస్తూ లాగారు.

రస్తా సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని రోటరీపురంలో నెలకొన్న రస్తా సమస్యకు పరిష్కారం లభించింది.వార్డు పర్యటనలో భాగంగా మంగళవారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి రోటరీపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా రస్తా సమస్యను ఆ ప్రాంత వాసులు మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన మనోహర్‌రెడ్డి సమస్యకు పరిష్కారం అందించడంలో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తంచేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

వికలాంగులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కార్యాలయంలో మంగళవారం వికలాంగులకు బహుమతులను పంపిణీ చేశారు. పట్టణ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలరు అలమూరు విజయ్‌కుమార్‌నాయుడు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వికలాందుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని విజయ్‌కుమార్‌నాయుడు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఘనంగా నిర్వహించుకోవాలని వికలాంగులు కోరారు.

నేడు మైలవరంలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర -మైలవరం : మండల కేంద్రమైన మైలవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం ఉదయం 6 గంటలకు మైలవరం బస్టాండ్ నుండి ప్రారంభం అయ్యే కార్యక్రమంలో జమ్మలమడుగు శాసనసభ్యులు డా. మూలే సుధీర్ రెడ్డి పాల్గొంటారనివైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దన్నవాడ మహేశ్వర్ రెడ్డి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి,మండల ఇంచార్జి దోడియం విష్ణు వర్ధన్ రెడ్డి మంగళవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే ఎమ్మెల్యే, ఎంపిపి దృష్టికి తెస్తే పరిస్కారం అవుతాయని అన్నారు. మండలంలోని వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలనీ కోరారు.

ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర-లింగాల: ప్రజలు వారి ఆధార్‌కార్డులను నవీకరించుకునేందుకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా ప్రజలు వారి ఆధార్‌ను నవీకరించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 26,27వ తేదీలల్లో పార్నపల్లె సచివాలయం, 27,28 తేదీలల్లో ఇప్పట్ల సచివాలయం, 28,29తేదీలల్లో వెలిదండ్ల సచివలయం, మే 1,2 తేదీలల్లో కోమన్నూతల సచివాలయం, 2,3తేదీలల్లో మురారిచింతల, మే 4,5 బోనాల సచివాలయం, 6,7తేదీలల్లో కామసముద్రం సచివాలయం షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల సచివాలయాలల్లో ఆధార్ నవీకరణ జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్లడ్ డోనర్స్‌కు ప్రత్యేక అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పట్టణంలోని ప్రైవేట్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రైవేట్ డాక్టర్లందరూ ఆత్మీయ సమావేశం జరిపారు. ఈ సమావేశంలో కోవిడ్ విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను ఎవరికివారు హాస్పిటల్ నందు అవగాహన కల్పించాలని అలాగే ఈ మధ్యకాలంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ప్రారంభించిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహించి కార్యక్రమంలో డాక్టర్స్ పాల్గొనాలని బ్లడ్ డోనర్స్ కు ప్రత్యేక అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెన్నై, డాక్టర్ రాజేశ్వరి, బాలకృష్ణారెడ్డి, కార్తీక్ కుమార్, జయరాములు, నాగలక్ష్మి, డాక్టర్ మృదుల, సౌజన్య పాల్గొన్నారు.

పోస్టర్లు అంటించిన వారిపై చర్యలు తీసుకోవాలి:టీడీపీ ఇంచార్జ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజకీయ రంగ ప్రవేశం చేయనున్న డా.వైఎస్ సునీతమ్మకు స్వాగతం అంటూ పోస్టర్లు అంటించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం టీబీ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జై తెలుగుదేశం రాజకీయరంగ ప్రవేశం చేయనున్న డా.వైఎస్ సునీతమ్మ గారికి స్వాగతం సుస్వాగతం అంటూ ప్రొద్దుటూరులో పలు ప్రాంతాల్లో సోమవారం అర్ధరాత్రి పోస్టర్లు అంటించడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలుసునన్నారు. ఈ పోస్టర్లు అంటించడంలో తెలుగుదేశం పార్టీ వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు చేసి ఉండవచ్చునేమోనని అనుమానం వ్యక్తం అవుతున్నదన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేసే వ్యవహారం ప్రజలలో పక్కదోవ పట్టించడానికి ఇలాంటి వ్యవహారాలు వైకాపా వారే చేసి ఉంటారన్నారు. సునీతమ్మ టీడీపీలో చేరిందని, టీడీపీ వారితో కుమ్మక్కైయిందని టీడీపీని బ్లేమ్ చేయడానికే ఇలాంటి చర్యలకు పూనుకున్నారని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రొద్దుటూరులో శాంతి భద్రతలకు విఘాతం కల్గుతుందని పోస్టర్లు అంటించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి, స్థానిక పోలీసు అధికారులకు ఫిర్యాదుచేస్తున్నట్లు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప ఎన్ఎస్ఎస్ యూనిట్-2 స్పెషల్ క్యాంపు రెండవ రోజు మంగళవారం నిరంజన్ నగర్‌లో ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ అంకాల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ అంకాల నాగరాజు మాట్లాడు తూ స్థానిక ప్రజలు శుభ్రత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అంటువ్యాధులు దరిచేరకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి అవగాహన కార్యక్ర మం ఏర్పాటు చేసి వివరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీధులను శుభ్రపరిచారు.

మలేరియా నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర - వల్లూరు : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే తప్పకుండా పాటించాలన్నారు. మురికి కాలువలో నీరు నిలువ లేకుండా వేస్ట్ ఆయిల్ కానీ, కిరోసిన్ గాని వేసి దోమ గుడ్లు పెట్టకుండా ఆరోగ్యం భద్రతగా చూసుకోవాలన్నారు. జూన్ నుండి నవంబర్ వరకు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను తప్పకుండా పాటించాల న్నారు. 2030 నాటికి మన దేశంలో మలేరియాను పూర్తిగా నిర్మూలించాలని మన ప్రభుత్వాలు పెట్టిన నిర్దేశాన్ని మనందరం కలిసి పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రఘునాథ్, ఈవో పిఆర్డి ప్రసాద్, ఏపీఎం శైలజ, హెల్త్ సూపర్వైజర్ శివరామిరెడ్డి, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: ప్రాణాంతక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యాధికారి ప్రదీప్, ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ డేవిడ్ సల్మాన్ రాజ్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్యలు పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులల్లో మలేరియా ఒకటని, ఇది అంటువ్యాధి అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకుంటారన్నారు. దోమవల్ల వచ్చే ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యులు, వైద్యసిబ్బందిపై ఉందన్నారు. ఆడదోమ అనాఫిలిస్ కుట్టడం వల్ల మలేరియా వ్యాధి వస్తుందన్నారు. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే రోగి మరణించే అవకాశం కూడా ఉందన్నారు. మీ శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాల్సి ఉందన్నారు. అధిక జ్వరం, వణుకు వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు కోరారు. అదే విధంగా దోమతెరలు కచ్చితంగా ఉపయో గించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కృష్ణవేణి, ఆరోగ్య విస్తరనాధికారి సతీష్, సూపర్‌వైజర్ జగదీష్, రమణమ్మ, సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా: దేవగుడి భూపేష్‌రెడ్డి

విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్తకు అన్ని విధాలుగా అండగా ఉంటానని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, చిన్న పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని పేర్కొన్నారు. సంవత్సరం కాలం మనకు అత్యంత క్లిష్టమైన రోజులని పార్టీ విజయం కోసం శ్రమించాలని అన్నారు. 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలాగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గండ్లూరు నాగేశ్వరరెడ్డి, కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు, ముచ్చుమర్రి రామసుబ్బారెడ్డి, ముచ్చుమర్రి శంకర్‌రెడ్డి, వెంకయ్యకాల్వ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాళ్ల ప్రొద్దుటూరు గ్రామంలో కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెండెద్దుల రామాంజనేయరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, కొట్టాపల్లె అరుణ్‌కుమార్ రెడ్డి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

దిగజారుడు తనానికి నిదర్శనం:మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న సునీతమ్మకు స్వాగతం అంటూ పోస్టర్లు వేయ డం దిగజారుడు తనానికి నిదర్శ నం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. మంగళవారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరదరాజులరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి వైఎస్ వివేకాను హత్య చేసిన వారికి శిక్షించాలని సుప్రింకోర్టుకు తిరుగుతున్న వైఎస్ సునీతమ్మ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న సునీతమ్మకు స్వాగతం అంటూ పోస్టర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారే అంటించి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, ఇతకంటే నీచమైన పని మరొకటి లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బచ్చలపుల్లయ్య, అమీర్, ఘంటసాల వెంకటేశ్వర్లు, కొండయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బి.మఠం తహసీల్దార్‌గా ఈశ్వరయ్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండల తహసీల్దార్‌గా ఈశ్వరయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని అన్నారు. భూ సమస్యలు కూడ పరిష్కరించి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తాను కడప అర్బన్ తహసీల్దార్‌గా పనిచేస్తూ అక్కడ నుండి జిల్లా కలెక్టరు డిఆర్ఓ ఉత్తర్వుల మేరకు పులివెందులకు బదిలీ చేసి అక్కడ నుండి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధి మఠంకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాసుకు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో వైసిపి ఏమి అభివృద్ధి చేసిందో, చెప్పాలని శ్రీనివాస్ రెడ్డి నిన్న సెల్ఫీ చాలెంజ్ పెట్టారు. కడప నగరం అభివృద్ధి చెందిందంటే, మంత్రి అంజాద్ బాషా అలాగే కడప మేయర్ సురేష్ బాబు తోనే కడప అభివృద్ధి జరిగింది. కడప నగరంలో మహావీర్ సర్కిల్ ని 100 కోట్లతో అభివృద్ధి చేశామని, ఇది ఒక ఉదాహరణ మాత్రమే. రవీంద్ర నగర్ బ్రిడ్జి గురించి తెలుగుదేశం నాయకులు మాట్లాడుతున్నారు, మీరు అభివృద్ధి చేయకపోతే కార్పొరేషన్ నిధుల నుండి మేయర్ సురేష్ బాబు, అంజద్‌భాషా ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు విడుదల చేయడం జరిగింది. మీ తెలుగుదేశం హయాంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే, మీ తెలుగు తమ్ములకు నీరు చెట్టు కింద పనులు మాత్రమే జరిగాయి. అభివృద్ధి అంటే, రిబ్బన్ కటింగ్ చేయడం కాదు...చిత్తశుద్ధితో జిల్లాపై మమకారంతో అభివృద్ధి చేయాలి. మీకు గాని మీ నాయకుడు చంద్రబాబు నాయుడుని లేదు. రేపటి నుంచి శ్రీనివాస్ రెడ్డికి గుడ్ మార్నింగ్ పేరుతో రోజుకు ఒక సెల్ఫీ పంపిస్తామన్నారు.

చిలమకూరులో మలేరియాపై ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో సానేపల్లి సూర్యనారాయణరెడ్డి, పీహెచ్‌సీ వైద్యురాలు సాయిచరిత, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి సారథ్యంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాత్రి సమయాల్లో దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని నొక్కి వొక్కానించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవడం ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడేగా దోమలను నివారించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-తొండూరు: ఎలాంటి వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరచుకోవాలని డిఎమ్‌అండ్‌హెచ్‌ఓ సుధాకర్, డాక్టరు ముం తాజ్ అన్నారు. మండలం లోని సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సంపై ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్ గన్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు వ్యాపిస్తాయని కావున దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్. బి.యస్.నాయక్ , ఆరోగ్యవిస్తరణాధికార్లు సంపత్ కుమా ర్, సుబ్రమణ్యం, ల్యాబ్ టెక్నీషియన్ హిమశిఖరాలరెడ్డి, ఫార్మాసిస్ట్ పవన్, ఆరోగ్యకార్యకర్తలు అంకయ్య, కల్యాణి, మేరీ, సి.హెచ్.ఓ లు సుధ, శ్రీలక్ష్మి ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో: లింగాలలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టరు సుభాషిణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ అనాఫిలిస్ అను ఆడదోమ ద్వారా మలేరియా వ్యాధి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి వ్యాధులు రావన్నారు. ఆరోగ్య సూత్రాలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాద్, సీహెచ్‌ఓ శివరామ్, వైద్యసిబ్బంది సూపర్‌వైజర్ కుసుమకు, ఆయిషాబేగం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో పోస్టర్ల కలకలం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న సునీతమ్మకు స్వాగతం సుస్వాగతం అంటూ ప్రొద్దుటూరులో పలుచోట్ల పోస్టర్లు ప్రత్యక్షం కావడంతో కలకలం రేపింది. జై తెలుగుదేశం అంటూ చంద్ర బాబు, లోకేష్, అచ్చెన్నాయుడు, శ్రీనివాసులరెడ్డి, బీటెక్ రవిలతో కూడిన పోస్టర్‌లో రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న సునీతమ్మకు స్వాగతం అంటూ పోస్టర్లు ప్రత్యక్షం కావడంతో కలకలం రేగింది.

మలేరియా నిర్మూలన మన సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మలేరియా వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని.. వైద్య ఆరోగ్య శాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ డా. కొటేశ్వరమ్మ పిలుపు నిచ్చారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మలేరియా నిర్మూలన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక ఆడిటోరియంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వైద్య ఆరోగ్య శాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ డా. కొటేశ్వరమ్మ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా "0" శాతం మలేరియా కేసుల నమోదు చేయడమే ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అందులో భాగంగానే.. ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు భారీ ర్యాలీ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. నాగరాజు , రాఘవరెడ్డి, డిసి హెచ్ ఎస్ డా. హిమదేవి, ఐసిడిఎస్ పీడి ఎం.ఎం. రాణి, అదనపు డిఎంహెచ్ఓ డా.ఖాదర్ వలి, ఎం.హెచ్.ఓ. డా. ప్రశాంత్ వర్ధన్, ఎన్. సి.డి. కో.ఆర్డినేటర్ డా. వెంకట చంద్రారెడ్డి, డీఎల్ పీఓ డా.రమణారెడ్డి, పలువురు వైద్యాధికారులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల ఆసుపత్రి ఏర్పాటు

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలో ఉన్న పశువుల ఆసుపత్రి గండికోట ప్రాజెక్టు కింద ముంపునకు గురికావడం వల్ల అక్కడ ఉన్న ఆసుపత్రిని మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటుచేశారు. అది మండల కేంద్రానికి 6కిలో మీటర్ల దూరంలో ఉండటంతో అక్కడికి వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడేవారు. దీంతో సీపీఐ పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ నేపధ్యంలో మంగళవారం పశువుల ఆసుపత్రి కొండాపురంలో ఉన్న పాత గవర్నమెంట్ హాస్పిటల్‌లోకి మార్చడంతో సీపీఐ, ఏఐటీయూసీ, ప్రజా సంఘాల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, సుదర్శన్‌రెడ్డి, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సుబ్బారావు, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - చెన్నూరు : మలేరియాపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నుండి బస్టాండు వరకు పురవీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ మలేరియా మహా డేంజర్ అని, అవగాహనతో నిర్మూలన, ముందు జాగ్రత్తలే శ్రీరామరక్ష అన్నారు. ఇదొక ప్రాణాంతక జ్వరము ఆడ అనాఫలిస్ దోమకాటుతో ఈ జ్వరం సోకు తుంది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మలేరియా జ్వరము దరిచేరదు రాత్రిపూట దోమ తెరలు వాడటం ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడము దోమలను పుట్టకుండా చేయడం వలన దోమలు కుట్టకుండా చేయవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ సీహెచ్‌ఓ బాల కేశమ్మ హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి, హెచ్ఎస్ఎం సుబ్రహ్మణ్యం, హెచ్ఎస్ఎఫ్ లక్ష్మి కుమారి, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

ఐటీడీపీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మంగళవారం ఐటీడీపీ విభాగం ఆధ్వర్యంలో రహమతీయ కన్వెన్షన్ హాల్‌లో కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వి ఎస్ అమీర్‌బాబు ఆధ్వర్యంలో సమీకృత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. మరియు ఈ కార్యక్రమానికి క్లస్టర్, బూత్ మరియు రాష్ట్ర బాడీ సభ్యులందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ షేక్ అభీద్ ఆర్ టి ఎస్ ట్రైనర్ ఫక్రుద్దీన్ ఓటర్ వెరిఫికేషన్ హర్ష పాల్గొన్నారు. కడప నియోజకవర్గం పరిధిలోని నగరం/డివిజన్ పార్టీ అధ్యక్షులులి మరియు క్లస్టర్/యూనిట్ ఇంచార్జ్‌లు గ్రామ/వార్డు పార్టీ అధ్యక్షులు మరియు బూత్ ఇంచార్జ్‌లు ఆర్‌టీఎస్ టెలిగ్రామ్ మన టీడీపీ యాప్/ఓటర్ వెరిఫికేషన్/హౌస్ మ్యాపింగ్ పై షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా .శిక్షణ సమావేశానికి హాజరైన సభ్యులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యతిరేక పాలన గురించి అవినీతి పాలన గురించి జనాల్లోకి తీసుకొని పోవాలని చెప్పి ఈ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం ప్రతి ఒక్క క్లస్టర్ ఇంచార్జ్ మరియు బూత్ ఇంచార్జ్ డివిజన్ ఇన్చార్జి లు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ప్రజల్లోకి వెళ్లి తెలియజేయాలని చెప్పడం జరిగినది. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేసి మళ్లీ తిరిగి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు కడప నగర నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 01/ఇఇ/ఆర్‌ఐసి/ కెడిపి/ 2023-24 తేది: 25-04-2023

వైఎస్ఆర్ జిల్లా యందు 99.00 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 16 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 29.04.2023 టెండరు స్వీకరణకు చివరి తేది:04.05.2023 మ॥ 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వహాక ఇంజనీర్, కడప డివిజన్, కడప

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



తాగునీటి సమస్య పరిష్కరించండి సారూ..

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తమ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతూ శెట్టిపల్లి గ్రామం కొత్తపల్లి బిడికి గ్రామస్తులు ఎమ్మెల్యేని గడప గడప కార్యక్రమంలో వేడుకున్నారు. ఎండాకాలం బోరులో నీరు రావడంలేదని ఒక వీధి మొత్తానికి తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని తాగునీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. తమ గ్రామానికి రోడ్డు లేదని వర్షం పడితే ఏ వాహనం కానీ గ్రామంలోకి రాలేదన్నారు. 20 శాతం రోడ్డు పని పూర్తి చేసి 80 శాతం పనులు నిలిపివేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తాగునీటి సమస్య పరిష్కారం చేసి రోడ్డు పనులు గాని త్వరలోనే పూర్తి చేస్తామని లో వోల్టేజ్ సమస్య లేకుండా అదనపు ట్రాన్స్ఫారం గ్రామానికి ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని శెట్టిపల్లి గ్రామం గాండ్లపల్లి, చిన్న జంగంపల్లి, నర్సారెడ్డి గారి పల్లి, కొత్తపల్లి బిడికి, బలిజపల్లి బిడికి, నాగిరెడ్డి గారి పల్లి, బుర్రవాండ్లపల్లి, గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల కన్నా ఎక్కువ పథకాలే ప్రజలకు అందజేశామన్నారు .ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీలక్ష్మి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,జెడ్పిటిసి గొర్ల కవిత, మాజీ జెడ్పిటిసి గొర్ల ఉపేంద్ర రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి ,సర్పంచులు ఉదయ్ కుమార్ రెడ్డి ,వెంకటరమణ నాయక్, తాసిల్దార్ మహేశ్వరి బాయ్, ఎంపీడీవో నరసింహులు , లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి, ఆనంద్ కుమార్ రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, శంకరయ్య నాయుడు, నరేంద్ర నాయుడు, ఉమా, బుల్లి వెంకట రమణ, తిరుపాల్ నాయక్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంకితభావంతో లక్ష్యసాధనకు కృషి చేయాలి

- స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో నిబద్ధత, అంకితభావంతో లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలతో స్పందన అర్జీలు, గృహ నిర్మాణం - మౌలిక వసతుల కల్పన, రీ సర్వే, గ్రామ వార్డు సచివాలయ సేవలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందించడమే ప్రభుత్వ ఆశయం. క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా పథకాలు అమలు పరచాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అంకితభావం, నిబద్ధతతో కేటాయించిన లక్ష్యాలను వందశాతం సాధించాలన్నారు. స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి.. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు స్పందన సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా కాలపరిమితి లోపు స్పందన అర్జీలను పరిష్కరించడంపై చిత్తశుద్ధి చూపాలన్నారు. స్పందన అర్జీలకు సరైన విధంగా ఎండార్స్మెంట్ చేయాలని, సదరు ప్రతిని అర్జీదారానికి తప్పకుండా అందజేయాలన్నారు. సరైన రీతిలో పరిష్కారం చూపని అర్జీలు రీఓపెన్ అవుతాయని, ఎక్కువ రీఓపెన్ వస్తే నాణ్యత లేదని అర్థం అవుతుందన్నారు. స్పందన అర్జీలను ఆయా శాఖల అధికారులు నాణ్యతతో పరిష్కరించాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి మండలాల్లో అందిన అర్జీలను సరైన రీతిలో పరిష్కారం చూపుతున్నారా లేక ఎక్కువగా రీ ఓపెన్ అవుతున్నాయా అన్న అంశాలను ఆర్డీఓలు స్వయంగా పరిశీలించాలని, అర్జీలు ఎక్కువ రీఓపెన్ అవుతున్న మండలాల వారితో సమీక్షించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశమని.. ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు సకాలంలో ఇంటిని పూర్తి చేసుకునేలా అధికారులు తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు. సొంత స్థలాలలో గృహ నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు సంబంధించిన ఈకేవైసీని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సంక్షేమ కార్యదర్శులు, వాలంటీర్లు ఈకేవైసీ త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించిన నరేగా పనులను వందశాతం చేయాలన్నారు. నరేగాలో కూలీలకు పని కల్పించడంలో 8 మండలాలు వెనుకబడి ఉన్నాయని, అక్కడ వెంటనే ప్రగతి సాధించేలా దృష్టి సారించాలన్నారు. నరేగా పనులను ఎంపీడీఓలు తగ్గిన విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. జగనన్న లేఅవుట్ కాలనీలలో మౌలిక వసతులను త్వరగా పూర్తిచేసేలా హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్తు, రెవిన్యూ, డ్వామా శాఖలు బాధ్యత వహించాలని, లక్ష్యసాధనలో సమన్వయంతో పని చేయాలన్నారు. పేదవారి గృహ నిర్మాణానికి అవసరమైన విధంగా రుణాలు మంజూరయ్యేలా డిఆర్డిఏ శాఖ కృషి చేయాలన్నారు. రీ సర్వేలో భాగంగా వెబ్ ల్యాండ్ లో ఎల్పిఎం ఖాతాలకు ఫోటోలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ఎల్పిఎం ఖాతాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని ఫోటోలు మిస్ మ్యాచింగ్ కాకుండా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ లో ప్రభుత్వ భూములకు ఫొటోస్ అప్లోడ్ చేయాలని వస్తోందని, క్షేత్రస్థాయిలో మరల పరిశీలన చేసి వాటిని సరి చేయాలన్నారు. ఆన్లైన్ చేసేటప్పుడు నిర్ణీత కాలములను ఎలాంటి తప్పులు లేకుండా పక్కా సమాచారంతో పూర్తిచేయాలన్నారు. ఆన్లైన్ చేసే విషయంలో వీఆర్వోలకు, ఆర్ఐ లకు తగు అవగాహన కల్పించాలని తాసిల్దారులు, ఆర్డిఓలను ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల్లో అందిస్తున్న సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. ఏదైనా సమస్యతో అర్జీదారుడు వచ్చినప్పుడు వాటిని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని, దరఖాస్తులను పెండింగ్లో ఉంచరాదన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని కురిజల గ్రామంలో శ్రీ బోయకొండ గంగమ్మ విగ్రహ ప్రతిష్ట రెండు రోజుల నుండి అత్యంత వైభవంగా ప్రతిష్ఠించారు .గ్రామానికి చెందిన తలారి ముని వెంకటప్ప కుమారుడు మునిరత్నం మరియు కుటుంబ సభ్యులు నూతనంగా అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర- రామసముద్రం: బాధిత కుటుంబానికి మంగళవారం మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాషా ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించారు. మండలంలోని రాగి మాకు లపల్లి పంచాయతీ సాని పల్లి గ్రామానికి చెందిన నాగేష్ కవిత దంపతుల కుమారులు గడచిన ఏడాది అక్టోబర్ 8వ తేదీన గ్రామ సమీపంలోని ఫారం పండ్ లో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు . దీంతో ప్రభుత్వం వారికి అండగా రెండు లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే నవాజ్ భాష అందించారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, జెడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, కన్వీనర్ భాస్కర్ గౌడ్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి , సుబ్బారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని రైతు భరోసా కేంద్రాలను మంగళవారము నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ కోడూరు నియోజకవర్గం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత తదితరులు నాగవరం రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించి కార్యలయంలో రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆలాగే కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాట్లుపై సిబ్బందికి సహాయకులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

28న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఏప్రిల్ 28వ తేదీన సంబేపల్లె మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సంబేపల్లె ఎంపీడీవో నరసింహులు తెలిపారు. ముందు ప్రకటించిన తేదీ ప్రకారం ఏప్రిల్ 27న మండల సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. కానీ శెట్టిపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతున్నందువలన ఏప్రిల్ 28 కి మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

ప్రమాదవశాత్తు చిన్నారి మృతి

విశాలాంధ్ర-గాలివీడు:మండలపరిది గరుగుపల్లి గ్రామం పూజలవాండ్లపల్లెకు చెందిన చిన్నారి జానవి(8) బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.స్థానికుల కథనం మేరకు ఇరగం రెడ్డి మమత దంపతుల ప్రథమ కుమార్తె జానవి తల్లిదండ్రుల వెంట వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి అక్కడ ఆడుకుంటూ కాలుజారి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతిచెందింది.కొద్దిసేపటి తరువాత తల్లిదండ్రులు చిన్నారికోసం చుట్టుపక్కల అన్వేషించగా ఫలితం లేకపోవడంతో గజ ఈతగాళ్ళతో బావిలో గాలించి చివరికి చిన్నారిని వెలికి తీశారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకట శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

పీలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్గా మద్దిరాల రమ్య మల్లికార్జున

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా మద్దిరాల రమ్య మల్లికార్జున ఎంపికైనారు ఈ సందర్భం గా మద్దిరాల రమ్య మల్లికార్జున మాటలాడుతు మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు వెంకట మిద్దున్ రెడ్డి,పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి, ఏపీ డి ఎంసి హరీష్ రెడ్డి,పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ సహదేవ రెడ్డి, పీలేరు జడ్పిటిసి సభ్యులు రత్న శేఖర్ రెడ్డి, ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలుపుతున్నామని అలాగే మార్కెట్ యార్డ్ అభివృద్ధికి రైతులకి మరియు పాడి రైతులకి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తమ వంతు సహాయం సహాయ సహకారాలు అందిస్తూ కృషి చేస్తామని అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలో తేవడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు.

ప్రయోగశాలను పరిశీలించిన జిల్లా అధికారి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ సముదాయాల ప్రాంగణంలో నిర్మిస్తున్న డాక్టర్ వైఎస్ఆర్ సమీకృత ప్రయోగశాలను మంగళవారం అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి యు.ఉమామహేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతితో త్వరలో ప్రారంభించి రైతులకు నాణ్యమైన అన్ని రకాల ఎరువులు, పురుగుమందులు అందేలా చర్యలు చేపడతా మన్నారు. రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. రైతులు డాక్టర్ వైఎస్ఆర్ ప్రయోగ శాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోడూరు నియోజకవర్గ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.కవిత, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సురేష్ రాజు, మండల వ్యవసాయశాఖ అధికారి జి.సుధాకర్ తదితరులు డాక్టర్ వైఎస్ఆర్ ప్రయోగశాల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు డా.రఫి ఉల్లాఖాన్, డా. సిద్దయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో దేవలంపల్లి, కొనంపేటలో ర్యాలీ నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి, వైద్యాధికారులు మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడఅనాఫిలిస్ దోమలు ద్వారా ఒకరి నుండి ఒకరికి ప్లాస్మోడియం పరాన్నజీవికి చెందిన రెండు రకాల క్రిములు వైవాక్స్ (పీవీ), పి.యఫ్ (పాల్సి) మనదేశంలో వస్తున్నాయన్నారు. చలి, జ్వరం విపరీతంగా ఉండి జ్వరం, చమటలు, తలనొప్పి, రోజువిడిచి రోజు జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉన్నట్లయితే వెంటనే దగ్గరగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ అయితే ఉచితంగా మందులు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పి.రఫిల్లాఖాన్, యస్.సిద్దయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్, ఆరోగ్య అధికారులు దేవదానం, రవీంద్ర, సురేంద్రారెడ్డి, మని, వైద్య సిబ్బంది సి.హెచ్.ఓలు, ఏయన్యంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర-నందలూరు :: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మండల వైద్యాధికారిణి డాక్టర్ సృజన నేతృత్వంలో మండల వైద్య శాఖ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ దోమల నియంత్రణ ద్వారా మలేరియాని సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. దోమ తెరలు వాడటం, వేపాకుల పొగ వేయడం, కాయిల్స్, రేపెలెంట్స్ వాడటం వల్ల మరియు ఫ్రైడే డ్రైడేని పాటించడం, ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చేయటం వల్ల దోమల వృద్ధి అరికట్టవచ్చని, దానికి ప్రతి ఒక్కరూ దోహదపడాలని పిలుపు నిచ్చారు. అనంతరం మండల ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ కూడలి వరకు మండల వైద్య సిబ్బంది ర్యాలీ చేసి అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, సూపెర్వైసర్స్, ఎంఎల్హెచ్పిలు,ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పాపిరెడ్డి గారి పల్లి వాస్తవ్యులు దండూరి లక్ష్మి దేవి,దండూరి సహదేవ రెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా సహదేవ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో రామాపురం మండలం బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు,పెళ్లి రోజు వేడుకలకు డబ్బులు వృధా చేయకుండా తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ రోజు పెళ్లి రోజు వేడుకలు జరుపుకుంటున్న దండూరి లక్ష్మిదేవి,దండూరి సహదేవ రెడ్డి దంపతులు ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు అంజలి, సితాన్స్ రెడ్డి,బసి రెడ్డి,గురు శంకర్ రెడ్డి,వృద్ధాశ్రమం మేనేజర్ సుబ్బయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ని సన్మానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం వాటర్ సఫిషియెంట్ కింద రాష్ట్ర స్థాయి ఉత్తమ పంచాయితీ అవార్డు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ అద్వర్యంలో ప్రశంసా పత్రం అందుకున్న డైనమిక్ యంగ్ లీడర్ వివి కండ్రిక గ్రామపంచాయితీ సర్పంచ్ శ్రీరాం వినోద్ కుమార్ ను మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, కౌరెడ్డి సిద్దయ్య, నాయని హరికృష్ణ రెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్,పందేటి జనార్దన్ రాజు, కొరముట్ల చంద్రశేఖర్, దామర్ల సిద్ధయ్య, డివి రమణ, సింగమాల వినోద్ కన్నా, బత్తల సుబ్రమణ్యం, గణేష్, లింగం లక్ష్మీకర్, తదితరులు పాల్గొని సర్పంచ్ వినోద్ కుమార్ ను అభినందించారు.

అసరా చెక్కు పంపిణీ

విశాలాంధ్ర -మదనపల్లి : మూడో విడత వైఎస్ఆర్ ఆస రా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవా రం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏడు కోట్ల 85 లక్షల రూపాయల మహిళలకు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అందించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ మూడో విడత వైయస్సార్ ఆసరా గుర్రంకొండ మండలానికి సుమారు 8 కోట్లు రావడం మహిళా అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుం దన్నారు. నవరత్నాలలో భాగంగా అనేక పథకాలు మహిళల కు ఖాతాలలోనే జమ అవుతున్నాయని ఈ విషయాన్ని 2024 ఎన్నికలలో దృష్టి లో ఉంచుకొని మహిళలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదరించాలని చంద్ర బాబుకు అధికారం ఇస్తే ఇబ్బందులు తప్ప బటన్ పనిచేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగేంద్ర జడ్పిటిసి సగ్రీన్ ముక్తియార్ ఆర్ బి కె చైర్మన్ జయచంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్ మరిమేకల పల్లి సర్పంచ్ మస్తాన్ రెడ్డి రవణక్ సచివాలయ కన్వీనర్ నాగేంద్ర కుమార్ ఎంపీటీసీ రాజగోపాల్, ఖదీర్, రెడ్డికుమార్ అధికారులు పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ ఎంబీఏ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జి ముబీనా 82% తో మొదటి ర్యాంకు ఎస్. నజాఫ 81.5%తో రెండవ ర్యాంకు మరియు కే. రుచిత 87%తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థుల ను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

2024లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యం:నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పీలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాల బూత్ కన్వీనర్లు, క్లస్టర్ల,టిడిపి శ్రేణులు, నేతలు, నాయ కులు, ముఖ్యంగా కార్యకర్తలు టిడిపి గెలుపు కోసం కృషి చేసి పీలేరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురాలని పీలేరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అల్టిమేట్ చేశారు. మంగళవారం కలికిరిలోని హేమాచారి కళ్యాణ మండపం నందు పీలేరు నియోజకవర్గ అన్ని మండలాల బూత్ కన్వీనర్లు, క్లస్టర్లు, టిడిపి శ్రేణులు, కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిడిపికి పట్టుకొమ్మలు కార్యకర్తలేనని వారు సైనికుల ప్రచారాలు చేసి టిడిపి గెలుపుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పీలేరు నియోజక వర్గం లోని అన్ని మండలాల టిడిపి కార్యకర్తలు, నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

గుండె జబ్బు బాధితురాలికి ఎంపీ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పీలేరు: గుండె జబ్బు భాధితురాలికి ఎంపీ మిథున్ రెడ్డి రూ. 75000 ఆర్థిక సహాయం అంద జేశారు.పీలేరు పట్టణం కావలి పల్లికి చెందిన కులాయమ్మ గుండె జబ్బు ఊపిరితిత్తుల సమస్యలు తో బాధపడుతుంటే ఆమెకు ఆపరేషన్ ఖర్చులు నిమిత్తం రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సొంత నిధులు రూ. 75000 లను పీలేరు మార్కెట్ యార్డ్ మాజీ చేర్మెన్ గిరిధర్ రెడ్డి (కడప గిరి)స్థానిక నాయకులు ఆమెకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉదయ్ కుమార్,షాకీర్,అభిద్,షబ్బీర్,మునీర్, పాల్గొన్నారు.

ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్థానిక శ్రీ చైతన్యస్కూల్ విద్యా ర్థులు ఐ.ఎన్.టి. ఎస్.ఓ ఫలితాల్లో అనూహ్య ఫలితాలు సాధించి వివిధ విభాగాల్లో ప్రైజుల మోత మ్రోగించారని కడప డివిజన్ ఎ.జి.యం డి.రమణయ్య తెలియజేశారు. మంగళవారం 3 నుండి 10వ తరగతి విద్యార్థుల కు జరిగిన పరీక్షా ఫలితాల్లో కడప డివిజన్ రాయచోటి విద్యార్థులు తిరుగులేని విజయాలను సాధించి ల్యాప్ టాప్ లు, ట్యాబులు, మెడ ల్స్ తోబాటు వివిధ రకాల ప్రైజులు సాధించిన విజేతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ఆర్.ఐ.పి మహబూబ్ బాషా పిల్లల తల్లిదం డ్రులతో కలిసి విజేతలకు మెడల్స్ తో పాటు బహుమతులు అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించ డానికి శ్రీ చైతన్య విద్యా సంస్థలు రూపొందించిన వివిధ అకాడమిక్ ప్రోగ్రామ్స్ మైక్రో లెవెల్ టీచింగ్ తోబాటు అంకితభావంతో పనిచేసే అధ్యాపకులు ముఖ్యకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.సుబ్బోజి, వైఎస్ ప్రిన్సిపాల్ కె.జీవానందం, ఎ.ఒ వెంకట్రాజు, డీన్ నాగనరేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ రెడ్డివరప్రసాద్, ప్రైమరీ ఇన్చార్జి ప్రసన్నతో పాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహాభారత యజ్ఞంలో అలరించిన భీష్మని విజయం

విశాలాంధ్ర-రామాపురం: మండల కేంద్రం లోని రామాపురంలో మహాభారత యజ్ఞంలో భాగంగా మంగళవారం మూడవరోజు భీష్మని విజయం కార్యక్రమాన్ని హరిదాసు తిరుపతి వాస్తువులు డీఎంకే సీతాలక్ష్మి ఆధ్వర్యంలో హరికథ ప్రజలకు అర్థమయ్యే రీతిలో గానం చేయడం అందర్నీ ఆకట్టుకుంది. శ్రీ హరికథ కార్యక్రమానికి లక్కిరెడ్డి పల్లె. రామాపురం. వీరబల్లి. రాయచోటి. తదితర ప్రాంతాల నుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి హరికథను వీక్షించారు. హరికథకు వచ్చిన భక్తులకు మంగళవారం రామాపురం మండలం కర్ణపు వాండ్ల కు చెందిన కర్ణపు వెంకట రమణారెడ్డి జ్ఞాపకార్థం తన కుమారుడు కర్ణపు రామ్మోహన్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి. స్థానిక సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి ప్రసాద్ రెడ్డి ఏ పెద్దిరెడ్డి నాగభూషణ్ రెడ్డి దామోదర్ నాయుడు రాజారెడ్డి మల్రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పీలేరు లో మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: మలేరియా నివారించ తగిన మరియు నయం చేయగల వ్యాధి అని డాక్టర్ చంద్ర శేఖర్ నాయక్ తెలిపారు. మంగళవారం తలుపుల, రేగల్లు వైద్యాధికార్లు డాక్టర్ కార్తిక్,డాక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యములో ప్రపంచ మలేరియా దినోత్సవం పీలేరు పట్టణమందు ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన నిర్వహించడం జరుగుతుందని,ఆడ అనాఫిలాస్ దోమ కాటువల్లే మలేరియా వస్తుందనే అవగాహన ప్రజల్లో లోపిస్తే వ్యాధి ప్రాణాంతకమే కాకుండా శారీరక ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తుందని, 2030 సంవత్సరం నాటికి దోమల నిర్మూల లక్ష్యం 90% కేసులు తగ్గించాలనే ప్రధాన ఉద్దేశ్యాని అందరూ గుర్తించాలని, దోమ చిన్నదైనా కలిగించే వ్యాధులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శారీరక,మానసిక, ఆర్థిక భారంతో కూడుకున్నవని, వ్యాధి వ్యాప్తిని,జీవితాలను రక్షించడానికి, దోమతెరలు,వేపాకు పొగ, కాయిల్స్,జెట్స్, మొదలగు తేలికపాటి వనరులు ఉపయోగిం చుకొనుట, అందరికి తెలిసివుండాలని నీటి నిలువపై మూతలు పెట్టడం, పరిసరాలు పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతను పాటించా లని, డాక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ ఆఫీసర్ విద్యాసాగర్,సి.హెచ్.ఓ.విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య ఉషారాణి, పర్యవేక్షకులు,మురళి, పవన్,రత్నం, ఏ.యన్.యం.లు, సి.హెచ్.ఓ లు,ఏఆశా కార్యకర్తలు ఏఎన్ఎం పాల్గొన్నారు.

పీలేరు ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఉత్తమ సర్పంచ్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ పాత్రికేయుల ఆధ్వర్యంలో పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా కు ఉత్తమ సర్పంచ్ గా ఎన్నికైనందున ఘనంగా సన్మానించారు. పీలేరులోని అందరూ పాత్రికేయులు సర్పంచ్ హబీబ్ భాషా కు దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హబీబ్ భాష మాట్లాడుతూ తను ఒక సామాన్య కార్యకర్తగా ఉంటూ పెద్దిరెడ్డి కుటుంబానికి నమ్మిన బంటుగా ఉంటూ వారు ఏ పదవి ఇచ్చినా కూడా సంతోషంగా స్వీకరించి సేవ చేసే భాగ్యాన్ని కల్పించారని అదే విధంగా తను చేసే ప్రతి సేవ కార్యక్రమాన్ని పీలేరు లోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారు వారి వారి పత్రికలలో ప్రచురించిన నేపథ్యంలో పీలేరు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర, దేశస్థాయికి తన పేరు ప్రఖ్యాతులను తీసుకెళ్లిన పీలేరు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులే కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఎప్పటికి కూడా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, యువ ఎంపీ లోక్సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, ఏపీడిఎంసి డైరెక్టర్ హరీష్ రెడ్డి మరియు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ పాత్రికేయులకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ఉత్తమ అవార్డు పీలేరు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికే అంకితం అని పేర్కొన్నారు.

ఢిల్లీ తరహాలో ఆంధ్రప్రదేశ్ లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

విశాలాంధ్ర-పీలేరు: దేశ రాజధానిలోని 13 లక్షల మంది నిర్మాణ కార్మికులకూ ఢిల్లీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,గ్రూప్ ఇన్సూరెన్సు, హాస్టళ్ల సౌకర్యం కల్పించాలని,75 శాతం రాయితీపై ఇళ్లనూ అందించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవాల్ తీసుకున్నటువంటి నిర్ణయం హర్షించదగ్గ విషయమని జిల్లా బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ బలరాం అన్నారు.ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి గుర్తింపు కార్డులు పొంది ఉన్న వారికీ ఆంధ్రప్రదేశ్ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్రూప్ ఇన్సూరెన్సు,హాస్టళ్ల సౌకర్యం కల్పించాలని,75 శాతం రాయితీపై ఇళ్లనూ అందించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా రాబోవు ఎన్నికల్లో ఏ పార్టీ అయితే భవన నిర్మాణ కార్మికులకు పై తెలిపిన డిమాండ్లను తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి వాటిని అమలు చేస్తామని హామీ ఇస్తారో ఆ పార్టీ వారికే భవన నిర్మాణ కార్మికుల మద్దతు ఉంటుందని తెలియజేశారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని నలింగాయపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పి.రవీ రెడ్డి. గడపగడపకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆ ఇంటికి వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ఏనుగ హైమావతి ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను అక్కడే ఉన్న అధికారులతో చెర్చించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసిన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి. జెడ్పిటిసి సుమిత్రా రాజశేఖర్ రెడ్డి. మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి. డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గంగవరం రామసుబ్బారెడ్డి సుబ్బారెడ్డి. ఎంపీటీసీ మల్లికార్జున రెడ్డి. నలింగాయపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి. సర్పంచ్ నాగేంద్ర మాజీ సర్పంచ్ ఆంజనేయులు రెడ్డి. రామలక్ష్మణ రెడ్డి. కొండారెడ్డి. ప్రభాకర్ రెడ్డి. కిషోర్ రెడ్డి. శివారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. విజయేంద్ర రెడ్డి. మార్కెట్ యార్డ్ సభ్యుడు మర్రి సుబ్బన్న. సుబ్బిరెడ్డి. ఎల్లారెడ్డి. ఉరుటూరు సురేష్ రెడ్డి. సత్యనారాయణ రెడ్డి. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాచపల్లి గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం 2022-23 క్రింద వ్యవసాయ కళాశాల, మహానంది నుండి 9 మంది విద్యార్థినులు, 5 మంది విద్యార్థులు ఏరువాక కేంద్రం, ఊటుకూరుకు అనుసంధానించడం జరిగింది. జనవరి, 2022 నుండి ఈ విద్యార్థులు ఒంటిమిట్ట మండలంలోని రాచపల్లి, మలకాట్ పల్లి, ఒంటిమిట్ట గ్రామాలలో 3 నెలల పాటు నివాసం ఉండి వారి నివాస గ్రామాలలో రైతులతో కలిసి వ్యవసాయం మరియు అనుబంధ రంగాల కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొని అనుభవం సముపార్జించుకున్నారు. అదే విధంగా ఒక నెల రోజుల పాటు ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క రైతు భరోసా కేంద్రంలో కార్యక్రమాలన్నీ సమగ్రంగా అధ్యయనం చేసి, అవగాహన పెంచుకోవడమే కాకుండా రైతు భరోసా కేంద్రాలలో రైతులు ఎదుర్కొనే సమస్యల గురించి, ఈ సమస్యలను అధిగమించడానికి రైతులు సూచించిన సలహాలు కూడా సేకరించడం జరిగింది. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా మంగళవారం మండలంలోని రాచపల్లి గ్రామంలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అడవి పందుల నేల కోత, సమీకృత వ్యవసాయ పద్ధతులు, వివిధ మల్చింగ్ పద్ధతులు మొదలగు మోడల్స్ ను, వ్యవసాయ పంటలలో సమస్యలకు తీసుకోవలసిన సలహాలు, సూచనలకు సంబంధించిన చార్టులు, పోస్టర్లు ప్రదర్శించారు. వ్యవసాయ కళాశాల, అసోసియేట్ డీన్ డా.కె.శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం ఇంటర్న్ షిప్ కార్యక్రమాల ద్వారా వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో జ్ఞానం మరియు నైపుణ్యత సంపాదించుకోవడం వలన భవిష్యత్తులో వ్యవసాయ సంబందిత ఉద్యోగాలలో మెరుగైన సేవలందించేందుకే కాకుండా స్వయంగా ఉపాధి పొందడానికి కూడా అవకాశం ఉంటుందన్నారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, డా.టి.మురళీకృష్ణ వ్యవసాయ పంటల్లో రైతులు ఎదుర్కొనే సమస్యలకు తగిన సలహాలు, సూచనలు అందించడమే కాకుండా సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. డా. యల్. విజయ భాస్కర్, ప్రొఫెసర్ (కీటక విభాగం) అసోసియేట్ డీన్ రెప్రెజెంటేటివ్బీ డా.యం.యస్.రాహుల్, అసిస్టెంట్ ప్రొఫెసర్, విస్తరణ విభాగం, వ్యవసాయ కళాశాల, మహానందిబీ యస్.రామలక్ష్మి దేవి, విస్తరణ శాస్త్రవేత్త డా.సి.ప్రత్యూష, సేద్య విభాగ శాస్త్రవేత్త, ఏరువాక కేంద్రంబీ రాచగుడిపల్లి, గంగపేరురు, పెన్నపేరూరు వీఏఏ, వీహెచ్ఏలు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

పీలేరు ఆర్టీసీ బస్టాండులో సమస్యలు పరిష్కరించండి

- బస్టాండ్ ప్రాంగణంలో పర్యవేక్షణా లోపం - ఆదాయ మార్గాలు, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి
- నెల్లూరు - పీలేరు బస్సు సర్వీసును పునరుద్ధరించాలి- ఆర్టీసీ బస్టాండు పర్యవేక్షణ సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన ఆర్టీసీ అన్నమయ్య జిల్లా ఆర్ఎం - అదనపు బోరు డ్రిల్లింగ్ కు ఆదేశాలు జారీ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ఆర్టీసీ బస్టాండ్ లో పర్యవేక్షణ లోపం ఉందని దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని అన్నమయ్య జిల్లా పిటిడి రీజినల్ మేనేజర్ రాము మీడియాకు తెలిపారు. అంతకుముందు ఆర్టీసీ డిపో పర్యవేక్షణ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎవరెవరి విధులు ఏ ఏ విధంగా నిర్వహిస్తున్నారు అని ఆరా తీశారు. అధికారులు తెలిపిన సమాధానం పై అసంతృప్తి వ్యక్తం చేసి ఇకపై సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పత్రికలతో మాట్లాడుతూ పీలేరు నుండి నెల్లూరు బస్సు సర్వీసును మళ్ళీ పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. బస్టాండులో నిబంధనల మేరకు ఎమ్మార్పీ ధరలు బహిర్గతం చేసి అమలు అయ్యే విధంగా పర్యవేక్షించాలని డిపో మేనేజర్ బండ్ల కుమార్ ను ఆదేశించారు. బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు దుస్థితిలో ఉన్నాయని నీటి కొరత వేధిస్తున్నదని మూత్ర విసర్జనకు పది రూపాయలు వసూలు చేస్తున్నారని , తిరుపతి ప్లాట్ఫారం వద్ద బస్టాండు ప్రమాదకర స్థితిలో కూలిపోయే దుస్థితికి చేరిందని పాత్రికేయులు ఆర్ఎం దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలపై డిపో మేనేజర్ తో మాట్లాడుతూ ఆర్ఎం తగిన చర్యలు చేపట్టి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న బోరులో నీటి శాతం తగ్గిందని దీంతో నీటి కొరత అప్పుడప్పుడు ఏర్పడుతున్నదని తెలిపిన డిఎం కుమార్ వివరించారు. వెంటనే స్పందించిన ఆర్ఎం రాము ఉన్నత అధికారులతో మాట్లాడి నూతన బోరు డ్రిల్లింగ్ కు తగిన ప్రతిపాదనలు పంపాలని అనుమతులు వచ్చిన వెంటనే బోరు తవ్వకం ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను దృష్టి పెట్టి ప్రత్యేక శ్రద్ధతో ప్రతినిత్యం పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ఆదాయం మార్గాలను కూడా పెంచుకోవాలని సూచించారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాయచోటి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ కొండయ్య జండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా ,మెదడువాపు, బోదకాలు లాంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలి మరణాలు కూడా సంభవిస్తాయని ,దోమలు పెరగకుండా, దోమలు కుట్టకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు .జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ,ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ,ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని కోరారు . ఈ ర్యాలీ స్థానిక ఏరియా హాస్పిటల్ నుండి ప్రారంభమై నేతాజీ కూడలి మీదుగా బస్టాండ్ వరకు కొనసాగింది. అనంతరం బస్టాండ్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి మలేరియా నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు .దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు దోమతెరలు వాడండి, దోమకాటు నుండి రక్షణ పొందండి ,వేపాకు పొగ దోమలకు సెగ ,నిల్వ నీరు దోమలకు నిలయం లాంటి స్లోగన్లతో ర్యాలీ కొనసాగింది . ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.యం.హెచ్.ఓ.డాక్టర్ మధుసూధన్ రెడ్డి, ఏరియా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది,మలేరియా సబ్ యూనిట్ అధికారి జయచంద్ర ,సిహెచ్ఓ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, సూపర్వైజర్ వెంకటేశ్వర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కళందర్ ,టీబీ సిబ్బంది నగేష్ ,ఉత్తమ్ రెడ్డి, రాయచోటి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై వేధింపులు ఆపరా?

విశాలాంధ్ర-బద్వేల్ : పాఠశాలలను సందర్శించే పేరుతో ఉపాధ్యాయులను భయభ్రాంతులను చేయడాన్ని పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ డిమాండ్ చేశారు. పాఠశాలల తనిఖీ సందర్భంగా ఉపాధ్యాయులను, అధికారులను ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేస్తూ దోషులుగా చిత్రీకరించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బద్వేల్ మునిసిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్యాప్టో చైర్మన్ మాదన విజయ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పాఠశాలలను సందర్శించడాన్ని స్వాగతిస్తున్నామని అదే సందర్భంలో పాఠశాలల స్థాయిలో వ్యవస్థీకృతంగా ఉన్న సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఉపాధ్యాయులను మాత్రమే టార్గెట్ చేస్తూ సస్పెన్షన్ల పేర్లతో భయభ్రాంతులను చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వం సకాలంలో పనిచేయకపోవడం వల్ల ఉత్పన్నమవుతున్న లోపాలకు ఉపాధ్యాయులను కారణంగా చూపిస్తూ బలి చేయడం సరికాదన్నారు. కనీసం సంజాయిసి కూడా కోరకుండానే సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. సకాలంలో పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు సరఫరా చేయని ప్రభుత్వ పెద్దలను వదిలిపెట్టి దిగువ స్థాయి ఉద్యోగులను, ఉపాధ్యాయులను బలి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కాలం చెల్లిన చిక్కీలను పాఠశాలలకు సరఫరా చేసిన ఏజెన్సీలను వదిలిపెట్టి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పాఠశాలల పనివేళల అనంతరం విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పరిశీలన చేయడం, ఉపాధ్యాయులను ప్రజల ముందు అవమానపరిచేలా మాట్లాడటం లాంటి చర్యలు ఎవరి ప్రయోజనం కోసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులే బాగా పనిచేస్తున్నారని సాక్షాత్తు ముఖ్య కార్యదర్శి ప్రజల ముందు ఉద్దేశపూర్వకంగా మాట్లాడుతున్నారంటే ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను తరలించమని సంకేతాలు ఇవ్వటం కాదా అని ఆయన నిలదీశారు. ప్రవీణ్ ప్రకాష్ ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించకుండా నియంతలా వ్యవహరిస్తున్నా ప్రభుత్వం ఆయనను నిలువరించకపోవడం ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యం చేయడమేనని ఆయన విమర్శించారు. అతి పెద్ద వ్యవస్థ అయిన విద్యారంగంలో చిన్న చిన్న తప్పులు సహజమని, అయితే స్నేహపూరిత వాతావరణం లో వాటిని ఎత్తిచూపుతూ సరి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకపక్క ఉపాధ్యాయుల సస్పెన్షన్ల ద్వారా విద్యా వ్యవస్థ మెరుగు పడదని ప్రకటిస్తూనే మరోపక్క ఆయనే నేరుగా ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు-నేడు పనుల జాప్యానికి ఉపాధ్యాయులను కారణం చేస్తూ సస్పెండ్ చేయడం తగదన్నారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి దోహదపడవని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్య కార్యదర్శి తన వైఖరిని విడనాడి, ఉపాధ్యాయులను అధికారులను వేధించడం, భయభ్రాంతులను చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. లేనిపక్షంలో ఉద్యమ బాట పట్టక తప్పదని, అందుకు ప్రభుత్వం, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు ఏ.వి రమణయ్య, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్.శశిధర్ కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొండా చెన్నకేశవరెడ్డి, పి సుబ్రహ్మణ్యం, ఎన్. సురేష్ రవి కుమార్, టి.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ నాయకుల నిరసన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను వారి హక్కులను పరిష్కరించాలని రాష్ట్ర ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం పిలుపు మేకు అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఏపీజేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఉద్యమ నేత నరసింహకుమార్, సెక్రటరీ మల్లిఖార్జున ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సీఐటీయూ, ఏఐటీయూసీ, అంగన్వాడీ సంఘం నాయకులు కార్మికులు మద్దతు తెలియజేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ఇతర ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని ఏపీజేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం తరపున రాష్ట్ర వ్యాప్తంగా పలు రకాలుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. గతంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగస్తునికి వంద శాతం జీతంతో పాటు ఒక డీఏ, హెచ్ఆర్ఏ వస్తుండటం జరుగు తుందన్నారు. ప్రభుత్వం జీఓ 27 తీసుకువచ్చి ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పిలవ బడుతూ ఎంత కాలం పనిచేసినప్పటికీ కూడా ఒక వేతనం అని చెబుతూ వారిని నిరుత్సా హపరచడం న్యాయమని అని ప్రభుత్వాన్ని కోరు తున్నామన్నారు. ఎన్నికల ముందు చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రా క్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్గా క్రమబద్ధీకరించి దాని ప్రకారం వేతనం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మల్లిఖార్జున, ఆర్ట్ క్రాఫ్ట్ మెన్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, ఐసీడీఎస్ శాఖ, అసిస్టెంట్ స్టాటిస్టికల్ సంఘం మెంబర్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి సురేష్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవేంద్ర, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

30 వరకు కేజీ సెట్- 2కె23 రిజిస్ట్రేషన్‌కు అమనుతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉమ్మడి కడప, రాయల సీమ జిల్లాల నుండి ఇంజనీరింగ్ రంగంలో చేరబోయే విద్యార్థులకు (కందుల గ్రూప్ ఆఫ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) కెజీసెట్ 2కె23 దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 30 చివరి తేదీ అనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ కేజీసెట్ 2కె23 దరఖాస్తు ఉచితం అని,ఈ క్రింది కాలేజీ వెబ్సైట్ కెఎస్ఆర్ఎంసీఈ డాట్ ఏసి డాట్ ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఇంటర్మీడియట్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన రాయలసీమ ప్రాంత పేద విద్యార్థులకు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మే 1,2,3, 4 వ తేదీలలో రోజుకు రెండు విడతలలో కళాశాలలోనే ఆన్లైన్ విధానంలో నిర్వహిస్తామన్నారు. ఈ కేజీ సెట్-2కె23 పరీక్షలో టాప్ నాలుగు ర్యాంకులలో, మొదటి రాంక్ సాధించిన విద్యార్థినికి బీ.టెక్ నాలుగు సంవత్సరములు ఉచిత విద్యతో పాటు, ఉచిత వసతినీ కల్పిస్తామనీ, రెండవ రాంక్ సాధించిన (విద్యార్థినికి) కందుల గ్రూప్ విద్యా సంస్థల్లో ఉచిత విద్య తో పాటు, వసతీని కల్పిస్తామని, మూడవ, నాల్గవ రాంక్ సాధించిన విద్యార్థి, విద్యార్తినికి ఉచిత వసతిని కల్పిస్తామని తెలిపారు. విద్యార్తిని విద్యార్థులకు ఏవైనా సందేహాలు, సలహాలు, నివృత్తి చేసుకొనుటకు ఈ క్రింద సూచించిన చరవాని నంబర్లను 9849777831, 9494924614, 7013122231 సంప్రదించవల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. ఎస్. ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, కన్వీనర్ టి.కిషోర్, డీన్, అడ్మిషన్స్ కె.రామ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ జిల్లా ప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారి కార్యాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీల జిల్లా ప్రతినిధులతో మైక్రో ఇరిగేషన్ క్షేత్రస్థాయి సిబ్బందికి సమీక్షా సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారిణి సరస్వతి మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 9700 హెక్టార్ల లక్ష్యం కాగా 10754 హెక్టార్లు మంజూరు చేసి రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా రెండో స్థానంలో, దేశంలో పదో స్థానంలో నిలిచిందన్నారు. అదే విధంగా మైక్రో ఇరిగేషన్ పురోగతి హై కంపెనీ వారీగా డ్రిప్పు పరికరాల సరఫరా, క్షేత్రస్థాయిలో బిందు సేద్య పరికరాల అమర్చడంపై సమీక్షించారు. ఇంకా సరఫరా చేయాల్సిన డ్రిప్పు పరికరాలను ఈ నెల 30వ తేదీలోగా పూర్తిగా సరఫరా చేసి రైతు పొలంలో అమర్చి నివేదికలు సమర్పించాలని కంపెనీ ప్రతినిధులకు ఆదేశించారు. అదే విధంగా రైతు పొలల్లో డ్రిప్ పరికరాలు అమర్చిన వెంటనే పరికరాలు యాజమాన్యంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఏపీఎంఐపీ జిల్లా సూక్ష్మ నీటి అధికారి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిందు పరికరాలు అమర్చి అంతిమ తనిఖీలు పూర్తి చేయాలని కంపెనీల జిల్లా ప్రతినిధులకు, మైక్రో ఇరిగేషన్ క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఐ ఇంజనీర్లు, ఎండీసీలు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీని గద్దె దించుదాం

- ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం
- దేశాన్ని కాపాడుకుందాం: సిపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో పూర్తిగా విఫలమయ్యాయని ప్రజలు వచ్చే ఎన్నికల్లో మోడీ జగన్ లకు తగిన బుద్ధి చెబుతారని సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి కె జకరయ్య పేర్కొన్నారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా మంగళవారం బద్వేలు మండల సమితి ఆధ్వర్యంలో రూరల్ ప్రాంతం లోని నక్కల గండి విజయరామపురం కొట్టాలు తిమ్మరాజు పల్లె గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ"ప్రచార బేరి"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి జకరయ్య గారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే ప్రధానమంత్రి మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశారన్నారు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి పేదల అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని హామీ ఇచ్చారని మరి ఆ హామీ ఏమైందని వారు ప్రశ్నించారు మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న ద్రోహం దారుణం అన్నారు. పోలవరం నిధులు రైల్వే జోన్ రాజధాని నిర్మాణం ప్రత్యేక హెూదా రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ పార్లమెంటు సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలు వీటిలో ఏ ఒక్క దానిని అమలు చేయకుండా పైగా రాష్ట్రానికి ఆయువు పట్టులాంటి విశాఖ ఉక్కును ఆదానికో అంబానీకో కట్ట పెట్టడానికి కేంద్రం కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దాసోహం అంటున్నదని వారు మండిపడ్డారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గుంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందని లేదంటే మనందరి భవిష్యత్తు చీకటిమయం అయిపోతుందని నాడు అనేక మంది త్యాగదనులు బ్రిటిష్ వలస పాలనను ఎదిరించి తరిమికొట్టి మనకు స్వాతంత్రం తెచ్చారు. నేడు అదే స్వాతంత్రం పెను ప్రమాదంలో పడింది దానిని కాపాడుకోవాల్సిన మనం ఆనాటి జాతీయ ఉద్యమ స్ఫూర్తితో మళ్ళీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని మనం కట్టిన పనులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని ఓడరేవుల్ని ఆఖరికి మన అందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు దారాదుత్వం చేస్తుంది మోడీ ప్రభుత్వం మోడీ అండదండలతో ఆదాని ఏ విధంగా ప్రపంచాన్ని మోసం చేసి లక్షల కోట్లు కొల్లగొట్టాడో హిండెన్ బర్గ్ నివేదిక బట్టబయలు చేసింది అయినా దానిమీద విచారణకు అంగీకరించకుండా ఆదానిని ఈ కేంద్ర ప్రభుత్వం వెనకేసుకు వస్తుంది పైగా మరింత వేగంగా దేశంలోని అడవులను భూములను విద్యుత్తు ప్రాజెక్టులను గనులను కార్పొరేట్లకు అక్రమంగా కట్టబెడుతుంది పేదలకు సామాన్య ప్రజలకు అండగా ఉండడం పోయి వారి మీదే మోయలేనంత భారాలను మోపుతున్నది మోడీ ప్రభుత్వం గ్యాస్ బండ మనకు గుదిబండ అయిపోయింది కరెంట్ బిల్లు ముట్టుకుంటేనే షాక్ కొడుతున్నాయి పెరిగిపోతున్న పెట్రోల్ డీజిల్ ధరలు మన బతుకుల్లోమంటలు రాజేస్తున్నాయి ధరలు కొండక్కాయ్ నిరుద్యోగుల బతుకులు అగాధంలోకి జారిపోతున్నాయి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు పేదలకు విద్యా వైద్యం అందనంత ఖరీదైపోయి కార్పొరేట్ వ్యాపారంగా మారిపోయింది. గ్రామీణ పేదలకు ప్రాణదారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం ఆటకెక్కించింది మహిళలకు రక్షణ లేకపోగా దాడులు అత్యాచారాలు పెద్ద ఎత్తున పెరిగాయి దళిత గిరిజన ప్రజల సంక్షేమానికి సామాజిక న్యాయానికి దూరమైపోతున్నారు కులవిద్వేషం పెత్తందారీతనం మనవాద శక్తుల అండతో పెట్రేగిపోతున్నాయని వారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో దళితులపై దళిత అధికారులపై దాడులు హత్యలు ఎక్కువయ్యాయని మొన్న డాక్టర్ సుధాకర్ నిన్న అచ్చన్న ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి బిజెపి ప్రభుత్వం తన అంటే తందానా అంటూ ప్రజలపై పన్నుల భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాసంఘాలను మేధావులను కవులను కళాకారులను కలుపుకొని పల్లె పల్లె ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరుస్తూ వచ్చే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్ద దింపడమే ధ్యేయంగా పనిచేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏరియా కౌన్సిల్ సభ్యులు రేనాటి శ్రీనివాసులు తప్పేట సుబ్రహ్మణ్యం పాండు బద్వేల్ రూరల్ నాయకులు ఓబయ్య రమేష్ కళ్యాణ్ శ్రీను గురయ్య ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.